వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 03 మార్చి 2024

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

## ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మైదుకూరు మార్చి 3, ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. పురపాలక పరిధిలోని 23వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఆయన శనివారం గడప గడప కార్యక్రమం నిర్వహంచారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ ఏర్పడి నప్పుటి నుండి చరిత్రలో ఎన్నడు లేని విధంగా అభివృద్దిని కళ్లకు కట్టినట్లు చూపించామని చెప్పారు. ఇచ్చిన హామీలు, చేసిన పనులు, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి వార్డులో డిస్ప్లే బోర్డు మీద రాసి పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఇలా చేసిన పనులు రాసి చూపించే దమ్ము, ధైర్యం గత టిడిపి పాలకులకు లేదన్నారు.కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపి నేతల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. ఎవరెన్ని ఆటంకాలు కల్పించిన తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఆపలేరన్నారు. కార్య క్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మండల వైస్ ప్రసిడెంటు ఉటుకూరు రఘురామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ షాషా, పట్టణ అధ్యక్షులు కె.సి లింగన్న, రాయుడు, భరత్‌రెడ్డి, వక్ఫ్ బోర్డుచైర్మెన్ దస్తగిరి, ప్రసిడెంటు గౌస్ లాజం,శ్రీనివాసుల రెడ్డి, మునిసిపల్ కమిషనర్ జబ్బార్ మీయా, అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# నేడు పల్స్ పోలియో

దువ్వూరు, మార్చి 02, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ఆదివారం ఉదయం నుండే పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి అందరు సహకరించి విజయవంతం చేయాలని డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. 15గ్రామ సచివాలయాల పరిధిలో 56 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ కేంద్రాల వద్ద అంగన్వాడి, ఆశా ఆరోగ్య సిబ్బంది ఉంటారని అన్నారు. 0 నుండి 5సంవత్సరముల లోపు పిల్లలందరికి ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో కేంద్రానికి తీసుకవచ్చి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. దువ్వూరు, కానగూడురులోని బస్టాండ్‌లలో కూడ పల్స్ పోలియో కేంద్రాలు ఉంటాయని, బస్సుల్లో వెల్లేవారు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవచ్చు అన్నారు. అందరు కలిసికట్టుగా పనిచేసి 100శాతం పల్స్ పోలియోను విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.

# విద్యారంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన సీఎం జగన్

## తరగతి గదులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, మార్చి 2, ప్రభాతవార్త

విప్లవాత్మక మార్పులతో రాష్ట్రంలో విద్యా రంగాన్ని సీఎం జగన్ కొత్త పుంతలు తొక్కించారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రామాపురం మండలం నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.60 కోట్ల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అదనపు గదులు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డికి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికి ఆయన చేత శిలాఫలకం ఆవిష్కరణ చేయించారు.

**విద్యా పథకాలకు రూ.73వేల కోట్లు వ్యయం**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు విద్యా రంగంలో పెద్ద మార్పులను సీఎం జగన్ తీసకువచ్చారన్నారు. విద్యా రంగంలో 57 నెలల కాలంలో కేవలం పథకాల మీద రూ.73వేల కోట్లు ఖర్చు పెట్టడం ఒక చరిత్ర అన్నారు. రూ.12వేల కోట్ల నిధులతో నాడు-నేడుతో పాఠశాల అభివృద్ధి పనులు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. అనంతరం ఆయన పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు బాగా రాయాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జేడీ రాఘవరెడ్డి, డీఈవో శివప్రకాష్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాతరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, సర్పంచ్ అంజుమ్ సుల్తానా, ఆయూబ్, మాజీ ఎంపీపీ నసీరూన్ సుల్తానా, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు అబ్దుల్ హుసేన్, జహీరుద్దీన్, ఖతీబ్ బేగ్, వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, సర్పంచులు అయోధ్యపురం నాగభూషణరెడ్డి, వెంకట రెడ్డి, రఘు రామయ్య, శివ, రామాంజులు, మునీర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో

# వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్



రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :

ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ రీ సర్వే మూడవ దశ ఇనామ్, అసైన్డ్ భూములు, నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు రిజిస్ట్రేషన్, గ్రామీణ అభివృద్ధి, ప్రాధాన్యత భవనాలు, ఎన్ఆర్ఇజిఎస్, కరువు మండలాల్లో ఉపాధి పనుల కల్పన, తాగునీరు, పరిశ్రమలశాఖ, ఎంఎస్ఎంఇ క్లస్టర్‌లకు భూమి కేటా యింపు, వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి నిర్ధేశం చేశారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, డిఆర్ఓ సత్యనారాయణరావు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలె క్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాధాన్యత అంశాలలో సెక్టార్ వారీగా అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వ నిర్ధేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సమర్థవం తంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేసి రోజువారి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు, రిజిస్ట్రేషన్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు.

**3న పల్స్ పోలియో విజయవంతం చేయండి**

ఈనెల 3న జిల్లా వ్యాప్తంగా చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమంలో వంద శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, కంటి వెలుగు పథకం కింద ప్రభుత్వం నుంచి కంటి అద్దాలు అందగానే లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులకు ఇకెవైసిని పూర్తి చేసి లబ్దిదారులందరికీ త్వరితగతిన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలన్నారు.

**ఉపాధి పనులను విరివిగా కల్పించాలి**

జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా మండలాల్లో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా కరువు ప్రాంతాల్లో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ రూపొందించుకొని మెట్ట ప్రాంతాలలో ఫాంఫాండ్స్, పెద్ద చిన్న ఫర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం, మినీ అమృత సరోవర్లు నిర్మించడానికి కృషి చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఇప్పటి నుంచి తగిన ప్రణాళికలు రూపొందించుకొని నీటి ఎద్దడి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా ఎంఎస్ఎంఇలకు రిజిస్ట్రేషన్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్గదర్శకాలను అనుసరించి రబీలో కరువు మండలాల జాబితాను రూపొందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సమన్వయంతో

# శివరాత్రి మహోత్సవాలను నిర్వహించుకోవాలి

## కడప ఆర్డీఓ మధుసూదన్ పిలుపు



సిద్ధవటం,మార్చి 02,ప్రభాతవార్త:

సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 7,8,9వ తేదీలలో శ్రీ నిత్యపూజకోనలో జరగనున్న మహా శివరాత్రి మహోత్సవాలను మండల అధికారులు సమన్వయంతో జయప్రదం చేయాలని కడప ఆర్డీఓ మధుసూదన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సిద్ధవటం తహసీల్దార్ కార్యా లయంలో శనివారం మహ శివరాత్రి మహోత్సవాల సందర్బంగా మండల అధికారుల సమావేశంలో జరిగింది. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ మహ శివర్నాత్రి మహోత్సవాల్లో నిత్యపూజయ్య స్వామిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శివరాత్రి మహోత్సవాల్లో భక్తులకు నిత్యపూజకోనలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటుగా మందుల కొరత లేకుండా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు సిబ్బందికి వివిధ డ్యూటీలు ఉన్న కారుణంగా పోలీసు సిబ్బంది కొరత ఉందని పోలీసులకు మద్దతుగా పంచాయతీరాజ్ శాఖ సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల నుంచి వాలంటీర్లు, సచివాలయం సిబ్బందిని వినియోగించుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో పార్కింగ్ సౌకర్యానికి, రోడ్డుకు ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ కు అటవీ శాఖ సహకరించాలని రేంజర్ కళావతిని సూచించారు. విత్యపూజ కోనలో ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్,వ్యర్థ పదార్థాలను పడేయకుండా చర్యలు చేపట్టా లన్నారు. కడప డిఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనదారులు సహకరించాలన్నారు. నిత్యపూజ కోన ఆలయ ఛైర్మన్ కొండారెడ్డి దాతలు ఉచితంగా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తారని పోలీసులు ట్రాక్టర్లను అనుమతించాలని డిఎస్పీని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురాషావలి,ఎంపిడిఓ ఉమా మహేశ్వరావు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, రేంజర్ కళావతి,ఎస్సై పెద్ద ఓబన్న, నిత్యపూజ ఆలయ ఛైర్మెన్ కొండారెడ్డి, ఈఓపిఆర్డీ పురామ్ సింగ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ట్రాన్సకో ఏఈ జయచంద్ర, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక ఆలోచనలు పెంపొందించాలి

## శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార ఉత్సవంలో ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మార్చి 02, ప్రభాతవార్త

ప్రజలలో ఆధ్యాత్మిక ఆలోచనలు పెంచేలా దేవాలయం పాలకమండలి సభ్యులు కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో ఆలయ ఛైర్మెన్‌గా మార్తల రాజారెడ్డి, ధర్మకర్తలుగా సన్నుతి శ్రీనివాసులు, కామిశెట్టి సుప్రియ, నల్లబోతుల కాత్య, ఎల్లనూరు జోష్ణ, ఎం.తులసమ్మ, ఎక్స్ అఫిషియో సభ్యులుగా బలపనూరు రాజశేఖర్ శర్మల చేత దేవదాయ ధర్మదార శాఖ ఇన్స్పెక్టర్ నరసింహ సింగ్ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో దేవుడు ఒక్కడే అని వారే శివపార్వతులు అని చెప్పుకొచ్చారు. రామేశ్వరం గ్రామంలో వెలసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయం అని తెలిపారు. ఇలాంటి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావలసిన అవసరం ఉందని తెలిపారు. గత కొన్ని రోజులుగా రాజారెడ్డి ఆలయంలో ఎన్నో భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులలో అధ్యాత్మిక అలోచనలు పెంచుతున్నారని తెలిపారు. అందుకే ఆలయ ఛైర్మెన్‌గా మరింత ఆలయాన్ని అభివృఇ్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామేశ్వరం తనకు జన్మనిచ్చిందని ఇక్కడి నుండే ఎమ్మెల్యేగా మూడో రాసి పోటి చేసే వరకు ఎదిగానని తెలిపారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు పట్టనంలోని ఆలయాలన్ని పునరుద్దరించి భక్తులకు కొంగు బంగారంగా ఉండేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఛైర్మెన్ మార్తల రాజారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాచీనమైన ఆలయంలో మరిన్ని భక్తి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ, మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, వైసిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, మాజీ ఆలయ ఛైర్మెన్ పల్లేటిశంకర్‌రెడ్డి, నాటక కళా అకాడమి రాష్ట్ర డైరెక్టర్ బంగారు సూర్యనారాయణ మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నాసిరకంగా గాదెల చెరువు కట్ట పనులు



ఓబులవారిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త

- ఆక్రమణలు తొలగించరు.. అభివృద్ధి పనులు చేపట్టరు
- గాడి తప్పిన పర్యవేక్షణ, సంబంధం లేనట్లు రెవెన్యూ శాఖ
- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ
- యథేచ్ఛగా వందల ఎకరాల చెరువు భూముల ఆక్రమణ
- దృతరాష్ట్రుని పాత్ర పోషిస్తున్న అధికార యంత్రాంగం
- చెరువు అభివృద్ధి పనులపైన సర్వత్రా విమర్శలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రయోజనాలకు కోట్లాది రూపాయలు పాలకుల లోపాలతో ప్రభుత్వ ఆశయాలు నీరుగారుతున్నాయి. ఓబులవారిపల్లి మండలంలోని గాజుల చెరువుకు ఐదు సంవత్సరాల క్రితం రూ.1.33 కోట్లు మంజూరయ్యాయి. చెరువులో ఉన్న పూడికతీత పనులు చేపట్టకుండానే నాసిరకంగా కట్ట పనులు చేసి పబ్బం గడుపుకోవాలనే ఉద్దేశంతో కొంత మంది బడాబాబులు ఇరిగేషన్ అధికారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని నాసిరకంగా మట్టి పనులు చేపట్టి లక్షల రూపాయలు కాజేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఒక పక్క ఆక్రమించుకొని ఉన్న భూములను స్వాధీనం చేసుకోకనే రైతులతో చర్చించకుండానే తూతూ మంత్రంగా నాసిరకంగా చెరువులో సైతం మట్టిని చదును చేయకుండా గుంతలమయం కావడంతో అక్కడున్న మట్టిని చదును చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ చూసినా పంచాయతీలో చెరువు మట్టి పనుల గురించి చర్చించుకుంటున్నారు. చెరువును కొలతలు వేసి చెరువు భౌగోళికంగా ఎన్ని చదరపు మీటర్లు ఉంది, ఎన్ని ఎకరాల విస్తీర్ణం ఉంది తెలుసుకోకుండానే కోట్ల రూపాయల నిధులను ఎలా ఖర్చు చేయాలన్నదే ప్రశ్న ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కోడ్ వస్తున్న సందర్భంగా డబ్బును ఖర్చు చేయాలనే ఉద్దేశంతో తూతూ మంత్రంగా పనులు చేపడు తున్నారన్న ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఏదిఏమైనా ఇన్ని రోజులు నెమ్మదిగా ఉండి హుటాహుటిన చెరువు కట్ట పనులు చేసి బిల్లులు స్వాహా చేస్తామనే నెపంతో కొంత మంది పనులు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆకారం లేని చెరువుకు అరకోటి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనంగా 1999 నుంచి 2024 వరకు దాదాపు రూ.8కోట్లు ఉపాధి హామీ నీరు-చెట్టు ఇరిగేషన్ పనుల ద్వారా ఈ చెరువుకు ఖర్చు చేశారని ఎకరా కూడా చెరువు నుంచి సాగునీరు పోయిన దాఖలాలు లేవని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా పదుల సంఖ్యలో చెరువు భూమి ఆక్రమణలో ఉందని వాటిని తొలగించి చెరువు నాణ్యత పనులు చేపట్టి చెరువు పూడికతీత అభివృద్ధి పనులు చేపట్టాలని అనవసరంగా కోటి రూపాయల నిధులను మట్టిపాలు చేయరాదంటూ పంచాయతీ రైతులు ప్రజలు ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా చెరువు ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకొని చెరువును అభివృద్ధి చేయాలని వర్షపు నీరు చెరువులో వచ్చేలా ఆక్రమించుకున్న కాలువల పనులు చేపట్టి రైతులకు చెరువు నీరు ఉపయోగపడేలా అధికారులు, పాలకులు ఆపరేషన్ చేపట్టి అభివృద్ధికి నాంది పలకాలని రైతులు కోరుతున్నారు.

### వండాడి గ్రామ సచివాలయాన్ని తరలించడాన్ని నిరసిస్తూ....

# వైసీపీకి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాజీనామా

చిన్నమండెం, మార్చి 2(ప్రభాతవార్త):

రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మల్లూరు రెడ్డివరప్రసాద్ మీడియాకు విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో వండాడి గ్రామ సచివాలయంను మెజార్టీ ప్రజల అభిమతంకు వ్యతిరేకంగా కొందరు స్వార్థపరుల మాటలు విని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తరలించడం సరికాదన్నారు 70 శాతం ప్రజలకు సౌకర్యంగా ఉన్న సచివాలయాన్ని తరలించడం ప్రజలను ఇబ్బంది పెట్టడానికే అన్నారు. సచివాలయం తరలించవద్దు అన్న కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ముందుకెళ్లడం విచారకర మన్నారు. ఎవరికి వారు సచివాలయం తరలించుకుంటూ పోతే రేపటి రోజున శాశ్వత భవనాలు కట్టడం వ్యర్థం అన్నారు. సచివాలయం తరలించడం లేదంటేనే మాకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. అలాంటిది ఇపుడు సచివాలయం తరలిస్తుంటే మమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసగించడం అవుతుం దన్నారు. వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా తాను, వార్డు సభ్యురాలుగా ఉన్న తన తల్లి మల్లూరు పాపులమ్మ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గాండ్లపల్లె రహదారి సమస్య, 20 ఏళ్ల క్రితం కట్టుకున్న హరిజనవాడ ప్రజల గృహాలకు పొజిషన్‌సర్టిఫికెట్, తూర్పుపల్లె ముస్లిం కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇప్పించలేని పదవులు ఉన్నా లేకున్నా ఒకటేనని ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలుగుదేశం పార్టీ వైపే మైనార్టీల అడుగులు

- రాబోవు ఎన్నికలలో ఎంపి అభ్యర్థి సుగవాసి, ఎమ్మెల్యే మండిపల్లి వెంట నిలుస్తాం
- స్నేహబంధం కలిగిన సిఎం జగన్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మధ్యనే చిచ్చు పెట్టారు
- అన్నదమ్ముల్లా ఉన్న హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేశారు



రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :

దివంగత నేత రాజశేఖర్‌రెడ్డితో సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో నాకు మంచి సంబంధం ఉన్న విషయం రాయచోటి శాసన సభ్యుడు శ్రీకాంత్‌రెడ్డికి తెలియదా అని మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్ అన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాంత్‌రెడ్డి గెలుపు కోసం 50 లక్షలు ఇచ్చి పార్టీ గెలుపు కోసం మా కుటుంబ సభ్యులు అందరం ప్రతి గడప తిరిగి ప్రచారం చేసిన మాకు తగిన గుర్తింపు దక్కలేదన్నారు. ఇక్కడి ఛైర్మన్, ఎంమ్మెల్సీ, కౌన్సిలర్లు మరి ఏ నాయకుడైనా తన మాటే వినాలనే విధంగా శ్రీకాంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. డికెటి పట్టాలకు ఎన్ఓసి ఇప్పించడానికై అందినంత డబ్బులు తీసుకోవడంతో పాటు భూములను రాపించుకున్న చరిత్ర శ్రీకాంత్‌రెడ్డిది అని విమర్శించారు. కడపలో విలాసవంతమైన ఇళ్లు సమీపంలో ఆరు ఎకరాల భూమితో పాటు రిసార్ట్స్ నిర్మించడానికి డబ్బులు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సిఎం రమేష్ దగ్గర ఆరవైకోట్లకు అమ్ముడుపోయి నన్ను ఐదు కోట్లకు అమ్మిన నీకు పార్టీలో కొనసాగే అర్హత లేదంటూ ఎద్దేవ చేశారు. ఈ విషయంపై నేను మక్కాకు వచ్చిన మా పవిత్ర గ్రంథం ఖురాన్‌పై ప్రమాణానికి నేను సిద్ధం, కాణిపాక వినాయకుని దగ్గర ప్రమాణానికి నీవు సిద్దమా అని శ్రీకాంత్‌రెడ్డిపై సవాల్ విసిరారు. అన్నదమ్ముల్లా ఐక్యమత్యంగా ఉన్న హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి కుల రాజకీయాలు చేయడం సరికాదన్నారు. మంచి స్నేహబంధం కలిగిన వ్యక్తులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మధ్య అసత్య ప్రచారం చేసి వారి మధ్య చిచ్చు పెట్టారన్నారు. ప్రభుత్వ కళాశాల స్థల విషయంలో రాంప్రసాద్‌రెడ్డిని రెచ్చగొట్టి మైనార్టీలకు దూరం చేశారన్నారు.

తాను ఆరోగ్య సమస్యపై పక్క ప్రాంతానికి వెళ్లిన వ్యక్తి సిఫారస్సు కొరకు ఎంపికి ఫోన్ చేస్తే కనీసం స్పందనీయకుండా చేసిన శ్రీకాంత్‌రెడ్డి అని ఆవేధన వ్యక్తం చేశారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి దర్శనం సిఫారస్సు లేఖను పది వేలకు అమ్ముకునే వ్యక్తి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలో వ్యాపారాలు చేసుకోవడానికి రెండు లక్షలు తీసుకొని అనుమతులు ఇచ్చి రోజు వారి కప్పం వసూలు చేసుకుంటున్న వ్యక్తి ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ గతంలో కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు గంజాయి అమ్మిన కేసులో అప్పటి సిఐ రాజు అరెస్టు చేసిన సమయంలో బయటకు తీసుకొచ్చిన విషయం గుర్తు చేశారు. పవిత్ర మాసాలలో ముస్లింలు నమాజ్ చేసుకొనే ఈద్గా కూడా చంద్రబాబు హయాంలో వచ్చిందేనని, తామేమి మరిచిపోలేదన్నారు. ఎన్ని జరిగినా రాబోవు ఎన్నికలలో శ్రీకాంత్‌రెడ్డి కో హటావో రాయచోటికో బచావో నినాదంతో ముందుకెళ్తామని, టిడిపి వెంట నిలబడి ఎంపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వ్యక్తికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:



తిరుపతి స్విమ్స్‌లో లంగ్స్ సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్న కోడూరు పట్టణానికి చెందిన ఎన్.సరస్వతికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి చేతుల మీదుగా రూ.30వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో బైసాని సుజాత, కొప్పురపు అరవింద్, నరసరెడ్డి రాజారెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవ రమణరాజు, అడపాల ప్రేమ్‌కుమార్, గౌతంరాజు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం అన్నదానం

రైల్వేకోడూరు ప్రభాతవార్త మార్చి 2



పట్టణంలోని ప్రముఖ మైనార్టీ నాయకుడు షంషేర్ ఆధ్వర్యంలో తన మిత్రుడు వెంకటరమణ 14 సం వత్సరాల క్రితం మృతి చెందిన విషయాన్ని జ్ఞాపకం చేసుకుంటూ అనాథలకు ఆహార పొట్లాలను అంద జేశారు. స్థానిక టోల్‌గేట్ లోని చర్చి సమీపంలో 250 మందికి శుక్రవారం అన్నదానం చేశారు. ప్రతి యేటా ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నానని బిస్మిల్లా బిర్యానీ సెంటర్ అధినేత షంషేర్ తెలిపారు.

## డప్పు వాయిద్యాల కోసం ధ్వజారెడ్డి నగదు వితరణ

రైల్వేకోడూరు ప్రభాతవార్త మార్చి 2



రైల్వేకోడూరు మండలం లోని వెంకటరెడ్డిపల్లి పంచా యతీ ఎన్.వి. యస్. గిరిజన కాలనీలోని దళిత యువకులకు ఉపమండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి రూ.30వేలు డప్పు వాయిద్యాల కోసం అంద జేశా రు. ధ్వజారెడ్డి మాట్లాడుతూ మండలంలోని నిరుపేదలకు సేవ చేయడంతో తాను ముందుంటానని తెలిపారు. దేవాలయాల నిర్మాణం, అనాథలకు సేవ చేయడంలో తన వంతు సాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పం చ్ తోటశివసాయి, సర్పంచులు నాయిని హరిక్రిష్టారెడ్డి, మల్లు క్రిష్టారెడ్డి, రమణా రెడ్డి, రాజారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శంక రయ్య పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో అభ్యర్థిని గెలిపించుకుందాం

కస్తూరి, హేమందర్

రైల్వేకోడూరు ప్రభాతవార్త మార్చి 2



రైల్వేకోడూరు నియోజక వర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టికెట్టు తెలుగుదేశానికి వచ్చినా, జనసేనకు వచ్చినా అభ్యర్థి ని తప్పక గెలిపిం చుకు తీరుతా మని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, పరిశీలకులు హేమందర్ తెలిపారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో అయిదు మండలాలకు చెందిన కార్యకర్తల నాయకుల సమావేశానికి నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టికెట్ ఎవరికి వచ్చినా అభ్యర్థిని గెలిపించుకు తీరుతా మని తెలిపారు. పూర్తి స్థాయిలో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో కార్యకర్తలు, జనసేన, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు ఐకమత్యంతో పోరా టం చేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో విజయదుందుభి మోగి స్తామని అన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ ఇరుపార్టీలు అభ్యరి గెలుపునకు కృషి చేసి రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన బలాన్ని తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు వెంక టేశ్వరరాజు, వెంకటరామరాజు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రవి కుమార్ రాజు, బిసి నాయకులు కమతం నాగరాజు, న్యాయవాది రెడ్డెయ్య, బాబా సాహెబ్, కరీముల్లా పాల్గొన్నారు.

## యువత ఓటును సద్వినియోగం చేసుకోవాలి

– భారత్ కాలేజీ కరస్పాండెంట్ ఫరూక్

కడప కార్పొరేషన్, మార్చి 2, ప్రభాతవార్త



ఎటువంటి ప్రలోభాలకు లొంగ కూడదని భారత రాజ్యాంగ ప్రకారం ఓటు హక్కును పొందా లంటే భారత దేశ పౌరులుగా ఉండాలని భారత్ కాలేజ్ ఆఫ్ ఇంజి నీరింగ్ కరస్పాండెంట్ ఫరూక్ యువకులకు సూచించారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రంల సహకారంతో గాయత్రి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక భారత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్‌లో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగా హన కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థి నిలకు ఓటు హక్కు ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిం చారు. ఓటు ప్రాముఖ్యతను, ఓటు నమోదుకు కావాల్సి న అర్హతలు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవా లన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినిలతో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. గాయత్రి మహిళా మండలి అధ్యక్షురాలు నారాయణమ్మ మాట్లా డుతూ ఓటు మన హక్కు దానిని పవిత్రంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదండం మేఘన, నెహ్రూ యువ కేంద్రం మాజీ వాలంటీర్ లక్ష్మీనారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటికి అవస్థలు



కమలాపురం, మార్చి 2, ప్రభాతవార్త

20 రోజులుగా కమలాపురం పంచాయతీలో తాగునీరు లేక అవస్థలు పడు తున్నామంటూ ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. 11వ వార్డు ప్రజలు శనివారం (పోలీసులైన్, ఆక్సా నగర్) తమ సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని నగర పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.

## కొండగంగమ్మతల్లి తిరునాళ్లకు కొటేషన్ దారులు కావాలి

పెండ్లిమర్రి, మార్చి 2, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కొండ గంగమ్మ దేవత దేవస్థానంలో ఏప్రిల్ నెలలో జరిగే తిరునాళ్ల 7 నుంచి 9వ తేదీ వరకు 3 రోజుల పాటు వైభవంగా జాతర జరుగుతుందని ఆలయ ఈవో మారుతీ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 3 రోజులకు గాను చలువ పందిళ్లు, ఎలక్ట్రికల్ డెకరేషన్ వాటిపై ఆసక్తి గల వారు ఆ పనులు చేయుటకు ఈవోను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా షేక్ ఇస్మాయిల్

కమలాపురం, మార్చి 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్య క్షులు సురేష్‌బాబు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులుగా కమలాపురం పట్ట ణా నికి చెందిన షేక్ ఇస్మాయిల్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ పదవి వచ్చిన సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రవీణ్‌కుమార్ రెడ్డిపై దుష్ప్రచారాలు తగదు

టిడిపి మహిళా నేతలు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 02, ప్రభాతవార్త



టిడిపి ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అనని మాటలను అన్నట్లు దుష్ప్రచారం చేయడం తగదని ప్రొద్దుటూరు టిడిపి మహిళా నేతలు పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి వార్డులలో పర్యటించినప్పుడు అక్కడి ప్రజలు కొందరు వాలంటీర్లు ఓట్లు వేయకుంటే తమ పథకాలు పోతాయని బెదిరింపులకు పాల్పడుతున్నాయని తెలుపగా, దానిపై ఎవరు భయపడవద్దు అలా బెదిరించిన వారిని మాత్రమే భర తం పట్టండి అని మాత్రమే అని అన్నారని, వాలంటీర్లు అందరిని ఉద్దేశించి మాట్లాడలేదని అన్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మహిళ వాలంటీర్‌ల గురించి మాట్లాడలేదని, నిజాలు తెలుసుకోకుండా ఒక మహిళా వాలంటీర్ రమీజ చాలా అసభ్యంగా మాట్లాడిందని, ప్రవీణ్ సతీమణి డ్వాక్రాలో ఉంది అని పేర్కొన్నారని, ఏ డ్వాక్రా సంఘంలో ఉన్నదో తెలపాలన్నారు. నోరు అదుపు తప్పి మాట్లాడితే మేము కూడ తగిన పని చేస్తామన్నారు. వాలంటీర్లు అయి ఉండి కూడ బంగారురెడ్డి పక్కన నిలబడి ఎలా ప్రచారాలు చేస్తారని, అలాంటి వారికి ప్రవీణ్‌రెడ్డిని ప్రశ్నించే హక్కు లేదని, రాజశేఖర్ అనే వాలంటీర్ మహిళలను ప్రవీణ్ బట్టలు విప్పి కొడతాం అన్న మాటలు నిజం కాదని మహిళ లు అంటే ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఎంతో గౌరవం అన్నారు. మహిళా వాలంటీర్‌లను ఎక్కడ ప్రవీణ్ కించపరిచినట్లు మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని కొందరు వాలం టీర్లు గతంలో అరాచకాలకు పాల్పడినట్లు నిరూపణ అయిందని కమీషనర్, కలె క్టర్, ఎలక్షన్ కమీషనర్‌కు త్వరలో ఫిర్యాదు చేయనున్నామని అన్నారు. ఈ సమావేశంలో కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోటా శ్రీదేవి, పల్లా లక్ష్మిదేవి, భానుమతి, లింగందిన్నె లక్ష్మిదేవి, కృష్ణవేణి మాట్లాడారు.

## అన్నదానంతోనే ఆత్మ సంతృప్తి

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు, మార్చి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో అన్నదాన కార్యక్రమాలతోనే తనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలి పారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున నిర్వహించే అన్నదాన కార్యక్రమా లలో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణీకులు పట్టణంలోని నిరాశ్రయులు, నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నాను అన్న సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ సంతృప్తిని వ్యక్తం చేయడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని వారు భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ,నల్లం రవిశంకర్, యేసునాథ రెడ్డి, శివ, బోడెం ప్రసాద్, జయచంద్ర పాల్గొన్నారు.

## సచివాలయ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మార్చి 02, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె గ్రామ పంచాయతీ లో 1కోటి 70లక్షలతో నిర్మించిన 1, 2, 4 సచివాలయ నూతన భవణా లను ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ సోములవారిపల్లె పంచాయతీలో నాలుగు సచివాల యాలు ఉండగా మూడు సచివాలయాలు ఒకో చోట నూతన భవణాలను నిర్మించి నా చేతులమీదుగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదన్న ప్రతిపక్ష నాయకులకు జరిగిన అభివృద్ధి ఇది కాదా అని చురక లంటించారు. అభివృద్ధి అంటే అర్థమేమిటో ప్రతిపక్ష నాయకులకు స్పష్టం చేయా లన్నారు. సచివాలయ భవణాలు నిర్మించడం అభివృద్ధి కాదా రాష్ట్రంలోని పేద కుటుంబాలు సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చెందడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. కొన్నేళ్లుగా సోములవారిపల్లె పంచాయతీ కార్యాలయం చిన్న అద్దెగదిలో కొనసాగుతందని ప్రస్తుతం నూతన భవనాలు నిర్మించడం అభినంద నీయం అన్నారు. నాలుగు సచివాలయాలకు పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం ద్వారా సుమారు 170కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించామన్నారు. సోములవారిపల్లె గ్రామ పంచాయతీ ప్రజలు తమను ప్రతి ఎన్నికలకు అఖండ మెజార్టీతో గెలిపిస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో కూడ తమ ఆశీర్వాదం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్‌యాదవ్, సర్పంచ్ మోపూరి ప్రశాంతి, ఉపసర్పంచ్ రామ కృష్ణారెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త విలేకరి సుబ్బరాయుడును పరామర్శించిన శ్రీనివాసరెడ్డి

కడప మార్చి 2, ప్రభాతవార్త



నాలుగు రోజుల ద్విచక్ర వాహ నాన్ని ఆటో ఢీకొన్ని సంఘ టనలో తీవ్రంగా గాయ పడిన వార్త విలేకరి నంద్యాల సుబ్బ రా యుడు ఆసుపత్రిలో చికిత్స పొందా రు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీని వాసరెడ్డి చలమారెడ్డిపల్లెలోని సుబ్బ రాయుడు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సంఘటనపై అడిగి తెలుసుకున్నారు.

## నేడే పల్స్ పోలియో

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 02, ప్రభాతవార్త



ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్వివి బాలుర పాఠశాల నుండి గాంధీ రోడ్డు వరకు ఆరోగ్య శాఖ శనివారం అవగా హణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు అర్బన్ వైద్యాధికారి నజీర్ బాష మాట్లాడుతూ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని, అందుకు గాను పట్టణంలో 102బూతులు ఏర్పాటుచేశామని కావున తల్లిదండ్రులు దగ్గరలోని పోలియో చుక్కల కేంద్రంనకు వెళ్లి మీ పిల్లలకు పోలియో చుక్కలు వేపించాలని, ఈ పోలియో చుక్కల వలన అంగవైకల్యం రాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని, పోలియో వ్యాధి రాకుండా మనందరి బాధ్యత అని, పోలియో నిర్మూళనకు ప్రజలందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాధాదేవి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, ఆశా విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీ

ఖాజీపేట, మార్చి 02, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖాజీపేట–1 పరిధిలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమం డాక్టర్ ఎస్.ముబీన్ డాక్టర్ ఎస్.ఆయేషా సుల్తాన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్ఈఓ బి.నాగభూషణం మాట్లాడుతూ పోలియో వ్యాధిని నిర్మూ లించాలంటే నేడు ఆదివారం పోలియో కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా రెండు పోలియో చుక్కలు వేయించా లని, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో 77 బూత్స్ ఏర్పాటుచేశామని, ప్రతి బూత్‌లో 4గురు చొప్పున సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సి.పెంచలిరెడ్డి, ఆశా నోడల్ ఆఫీసర్ ఈ.అరుణ కుమారి, ఎంపీహెచ్ఎస్ ఏ.శోభన్ బాబు, బి.కృష్ణ ప్రియ, ఫార్మసిస్ట్ కేశవయ్య, స్టాఫ్ నర్సస్, విజయ భాస్కర్, డి.వెంక టేశ్వర్లు, ఏఎన్ఎంలు పి,సునీత, ఆశాలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజులు రైల్వే గేట్ బంద్



ముద్దనూరు, మార్చి 02, ప్రభావార్త

ముద్దనూరులోని రైల్వే గేటు మరమ్మత్తుల కారణంగా ఈనెల 5వ తేది వరకు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. శనివారం రైల్వే సిబ్బంది గేటుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో ముద్దనూరు నుండి జమ్మల మడుగు వైపు వెళ్లే వాహణ రాకపోకలు ఓవర్ బ్రిడ్జిపై కొనసాగాయి. మంగళ వారం సాయంత్రం 6గంటలకు పనులు పూర్తి కావచ్చని రైల్వే అధికారులు తెలిపారు. ప్రజలు, ప్రయాణీకులు సహకరించాలని కోరారు.

## పేదరిక నిర్మూళన లక్ష్యంగా జగన్ పాలన

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 02, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరిక నిర్మూళన లక్ష్యంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక అభి వృద్ధిని అందించేలా జగన్ ప్రభుత్వ పాలన కొనసాగు తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. శనివారం మున్సిపల్ పరిధి లోని 15వ వార్డులో కౌన్సిలర్ ఎంవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ని కల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో పాటు వారి సతీ మణి రాచమల్లు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ ఇప్పటి వరకు ప్రచారం చేసిన వార్డుల మాదిరిగానే 15వ వార్డులో ప్రజలు అన్నున చేర్చుకుంటున్నారని తెలిపారు. ఈ వార్డులో మున్సిపల్ నిధుల ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. పట్టణాన్ని శాంతియుతంగా ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. ఇవన్నీ వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ చేసిందని భావిస్తే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి సభ్యులు కె.నాగేశేశారెడ్డి, టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు వై.కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపెద్దమ్మ తల్లి 14వ వార్శికోత్సవ మహోత్సవం

మైదుకూరు మార్చి 2, ప్రభాతవార్త :



మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని ధరణీ తిమ్మాయిపల్లె గ్రామం లో వెలిసటువంటి శ్రీశ్రీ పెద్దమ్మతల్లి 14వ వార్శిక మహోత్సవం సందర్భంగా మార్చి 5వతేది మంగ్లవారం ఉదయం 9గంటల నుండి వృషభరాజములచే బండలాగుడు పోటీలు, 10గంటలకు కోలాటం, 12గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడునని నిర్వాహకులు తెలి పారు. గెలుపొందిన వృషభరా జములకు మొదటి బహుమతి 50వేల రూపా యలు, రెండవ 40వేల రూపాయలు, మూడవ బహుమతి 30వేల రూపా యలు, 4వ బహుమతి 20వేల రూపాయలు ఐదవ బహుమతి 10వేల రూపా యలు ప్రకటించడం జరిగిందన్నారు. కావున పోటీలల్లో పాల్గొను వారు 5వతేది ఉదయం 8గంటల లోపు చీటీలు తీసుకోవలసినదిగా కోరారు.

## ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీంకు సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 02, ప్రభాతవార్త:




పట్టణంలోని సైదా గారి వీధిలో మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో శని వారం మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన షేక్ సలీంను హ్యూమన్ రైట్స్ సహాయ కార్యదర్శి కరణాకర్ యాదవ్ చేతులమీదుగా మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆయనను ఘణంగా సన్మా నించారు. మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్య క్షులు ఎండీ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ దేశవ్యాప్తంగా విద్య, వైద్య రంగాల్లో వెనుకబడిన వారికి చైతన్యపరిచి రాజకీయంగా ఎదుగుదల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ సరళంగాను మానవహక్కుల పరిరక్షణ కుల మత వర్గాల సోదర భావం, శాంతి భద్రత స్థాపన కొరకు పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి గౌరవాధ్యక్షుడు అరబ్, ఉపాధ్యక్షులు బిటెక్ బాష, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్‌బాష, ఎంపీజే పట్టణ కార్యదర్శి అస్లాం, ఎంపీఎస్ సహాయ కార్యదర్శి మహేష్, అల్లాబకాష్, ఎల్‌ఐసి రఫి, సత్యప్రసాద్, ఇస్మాయిల్, సత్తార్, యూసుఫ్ పాల్గొని విజయ వంతం చేశారు.

## స్మార్ట్ స్ట్రీట్ వాం వైట్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డు స్మార్ట్ స్ట్రీట్‌లో భాగంగా మున్సి పల్ నిధుల ద్వారా మూడు కోట్ల 68లక్షల రూపాయ లతో స్మార్ట్ స్ట్రీట్ వాం వైట్ లైటిం గ్‌ను కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో కలిసి శనివారం సాయంత్రం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు సుందరీకరణ దిశలో భాగంగా మైదుకూరు రోడ్డును స్మార్ట్ స్ట్రీట్ చేసి వాం వైట్ లైటింగ్‌ను ప్రారంభించడం సంతోషకరం అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల కింద 600కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పట్టణానికి తరమానికంగా నిలిచే నూతన కూరగాయల మార్కెట్, బస్టాండ్ నిర్మాణం, రామేశ్వరం పెన్నా హైలెవెల్ వంతెన, వైఎస్సార్ ఇంజ నీరింగ్ కాలేజీ మౌళిక వసతుల ఏర్పాటు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గడిచిన మూడు, నాలుగు సంవత్సరాల కాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించామని తిరిగి వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌ఛైర్మెన్‌లు పాతకోట బంగారమునిరెడ్డి, ఆయిల్‌మిల్ ఖాజా, కౌన్సిలర్లు షేక్ కమాల్‌బాష, జిలాని బాష, మన్నె సత్యం, దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి, నరసింహారావు, నాటక కళాఅకాడమి రాష్ట్ర డైరెక్టర్ బం గారు సూర్యనారాయణ మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ధనపాల యుగంధర్

మైదుకూరు మార్చి 2, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణానికి చెందిన ధనపాల యుగంధర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అనేక పర్యాయాలు పార్టీకోసం పనిచేశామని ఇప్పుడు పార్టీనీ విడనాడవలసిన పరిస్థితి వచ్చిందని,మైదుకూరు టిడిపి ఇంచార్జీ ఆలోచన విధానం సరిపోకనే పార్టీకి రాజీనామ చేశానని,నాకు 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందన్నారు. మానాన్న ధనపాల కులాయిశెట్టి మాజీ శ్రీశైలం బోర్డు నెంబరుగా ఆయన కుమారుడిగా నేను రాజకీయాలల్లో ఉన్నానని ఇప్పటి పరిస్థితులను బట్టి ఏపార్టీలో ఉండటం ఇష్టం లేక ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయు చున్నానని మా తండ్రిని ఆదరించినట్లు ప్రజానీకం అందరూ నన్ను కూడ ఆదరిస్తారని తెలపడం జరిగింది.

## కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

కడప మార్చి 2, ప్రభాతవార్త



కడప నగర శివారులోని కే.ఎస్. ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలోఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యు లుగా పని చేస్తున్న కే.పవన్ కుమార్‌కు కోనేరు లక్షు మయ్య విశ్వవిద్యాలయం (విజయవాడ) వారు పి.హెచ్.డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. వి.ఎస్. ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ కోనేరు లక్షుమయ్య విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మచ్చా వేణుగోపాల రావ్ పర్యవేక్షణలో "హైయ్యర్ ఆర్డర్ స్పెక్ట్రల్ అనాలసిస్ బేస్డ్ అండర్ వాటర్ ఇమేజ్ రికవరీ టెక్నిక్స్" అనే అంశంపై పరిశోధన చేయడం వలన కోనేరు లక్షుమయ్య విశ్వ విద్యాలయం పి.హెచ్.డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి.హెచ్.డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని) గ ప్రధానాఆచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి , అడ్మిని స్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్, ఈ.సీ.ఈ విభాగాధిపతులు డాక్టర్. జి.హేమ లత, కళాశాల తోటి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పి.హెచ్.డీ పొందిన వారిని అభినందించారు.

## ప్రజా గళం సభను విజయవంతం చేయండి

టిటిడి మాజీ చైర్మెన్ పుట్టా

మైదుకూరు మార్చి 2, ప్రభాతవార్త



ఈనెల 6వతేది బుధవారం మైదుకూరు పట్టణ పరిధిలోని మేధా డిఫేన్స్ కాలేజీ గ్రౌండులో జరుగు ప్రజాగళం సభను విజయ వంతం చేయాలని టిటిడి మాజీ చైర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం సభ జరుగు స్థలమును ఆయన టిడిపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనం తరము సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్రలో భాగంగా ఈ నెల 6వతేది ఉదయం నంద్యాల లో పాల్గొని ఆ తర్వాత మద్యాహ్నం 3గంటలకు మైదుకూరు సభలో పాల్గొంటారని అన్నారు. 9ఎకరముల విస్థిర్ణంలో జరుగు సభకు మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్ నియోజకవర్గాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు.దనపాల జగన్, పాలమాబు బి.పి.మనోహర్ రెడ్డి, అన్నారం సుధాకర్ రెడ్డి,మేకల బాబు. భీముడు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామసేవకుల శోభాయాత్ర

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 02, ప్రభాతవార్త



అయోధ్యలోని శ్రీరాముడు బాల రాముడిని విగ్రహాన్ని అయో ధ్యలో జనవరి 22న ప్రతిష్ట జరిగిం దని, జరిగిన రోజు నుండి మండల దీక్ష అనగా 40 రోజులు ప్రతిష్ట అయిన సందర్భంగా పట్ట ణం లోని శివాలయం దగ్గర నుండి భారీ ర్యాలీగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్నటువంటి అభయాం జనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జున రావు, మారెళ్ల మల్లికార్జునరావు, నగర కార్యదర్శి నాగమునిరెడ్డి, కాల్వ చలపతి, మార్కండేయ, మురలీ, తిలక్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ, రామ సేవకులు దశమందం బాబు, శివా ఓడ్డి, శివరాం, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## వడపప్పు, పానకం పంపిణి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 02, ప్రభాతవార్త




అయోధ్యలోని శ్రీరాము డు బాల రాముడి విగ్రహాన్ని అయోధ్యలో ప్రతిష్టించి 40 రోజులు అయిన సందర్భంగా పట్టణంలోని శివాలయం సెంటర్ లో శ్రీరామ సేవకులు వడపప్పు, పాన కం ప్రసాదం అందించారు. కార్య క్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగేశ్వరరావు, టిడిపి పాలక మండలి మాజీ సభ్యుడు టంగుటూరి మారుతీప్రసాద్, శ్రీరామ భక్త బృందం, లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, విజయ్‌కుమార్, దశమందం బాబు, సుబ్రమణ్యం, ఓబుల్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 6న అభివృద్ధి పథకాలు ప్రారంభం

– సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి

కలికిరి, మార్చి 2, ప్రభాతవార్త:

మండలంలోని చీకటిపల్లె పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పథకాలు ఈనెల 6వ తేదీన రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పథకాలు ప్రారంభించనున్నట్లు చీకటిపల్లె సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలో రైతు భరోసా కేంద్రం విలేజ్ క్లినిక్, వాటర్ ప్లాంట్ ప్రభుత్వ నిధులతో స్థానిక సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి నిర్మాణాలు పూర్తి చేయడం జరిగింది. ఈ పథకాలు ప్రజలకు అందేలా ఈనెల 6న నాయకులతో ప్రారంభించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇప్పటికే పంచాయతీలో ప్రజల సౌకర్యార్థం రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, మంచినీటి సమస్య పరిష్కరించేందుకు ఎంపీ నిధుల ద్వారా వాటర్ ప్లాంట్ నిర్మాణాలు చేపట్టి ప్రజల దాహార్తి తీరుస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, అదే విధంగా పీలేరు నియోజకవర్గం పరిశీలకులు సహదేవరెడ్డిలు హాజరవుతారన్నారు.కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

# ముద్దలదొడ్డి పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్‌గా పూర్ణిమ

తంబళ్లపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె (ముద్దలదొడ్డి) సచివాలయ పరిధిలోని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్‌గా పూర్ణిమ బాధ్యతలు చేపట్టారు. శనివారం ఆమె ఎంపీడీవో కృష్ణమూర్తి ఆదేశాల మేరకు బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీలో బాధ్యతలు చేపట్టారు. పశుసంవర్ధకశాఖ అధికారి రాకతో మారుమూల ప్రాంతం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలో పశువైద్యం మరింత అందుబాటులోకి రానున్నదని సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ, అప్పిరెడ్డి, కార్యదర్శి రంజిత్‌కుమార్, సచివాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# మల్లయ్యకొండ ఆదాయం రూ.5లక్షలు

– ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి

తంబళ్లపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలోని ప్రధాన హుండీని లెక్కించగా రూ.5.12లక్షలు ఆదాయం వచ్చినట్లు మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణలు విలేకరులకు తెలిపారు. ఉదయం ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డితో పాటు ఈవో రమణ, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో హుండీ పరకామణి లెక్కించారు. ఈ ఆదాయం కేవలం రెండున్నర మాసాలకు మాత్రమే లభించిందని ఈ ఆదాయ వనరులు పెరగడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిల సహకారంతో కొండను అభివృద్ధి చేయడంతో జరిగిందని కొనియాడారు. ఈనెల 8వ తేదీన మహాశివరాత్రి పర్వదినం జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించాలి

ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ రవిశంకర్

మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో నైపుణ్యత సాధించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఐఐటి ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ ఎం.రవిశంకర్ తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటి ప్రొఫెసర్‌చే డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అంశంపై ఐఐటి ప్రొఫెసర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇన్నోవేషన్ ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడే వివిధ వినూత్న డిజైన్ల గురించి తెలుసుకోవాలన్నారు. వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. త్రిడి ప్రింటింగ్ మిషన్ల ద్వారా అభివృద్ధి చేపట్టిన బయో ఇన్‌ప్లాంట్స్ స్టడీ గురించి ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, మెకానికల్ హెచ్ఓడి డాక్టర్ వివిఎన్.భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరికల్చర్ యూనిట్‌లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

అర్హులకు కేటాయించాలని బివైఎస్ వినతి

మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :



పట్టుపరిశ్రమకు సంబంధించి రీలింగ్ అండ్ ట్విస్టింగ్ యూనిట్లు ఏర్పాటు కొరకై అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇచ్చారంటూ బహుజన యువసేన నాయకులు(బివైఎస్) అధ్యక్షులు పునిత్ శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరికల్చర్‌లో అధికారులు అవినీతికి పాల్పడి అధికార పార్టీ ప్రలోభాలకు లోనై ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అర్హులైన వారికి కాకుండా అనర్హులకు స్థలాలు కేటాయించి లీజు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్‌లు చేయడంపై కలెక్టర్‌తో పాటు డిఎస్ఓ రాజశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిరికల్చర్‌లో ఎలిజిబిలిటి క్రైటీరియా ప్రకారం తొలుత రీలింగ్ చేస్తున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలా కాకుండా నిబంధనలు వ్యతిరేకించి లీజు అగ్రిమెంట్లు చేయడం జరిగిందన్నా రు. ఎన్నో ఏళ్ళుగా రీలింగ్ వృత్తినేనమ్ముకొని సొంత రీలింగ్‌షెడ్లు లేకుండా స్థలాలకు అర్హత కలిగి ధరఖాస్తులు చేసుకొన్నవారిని విస్మరించి అనర్హులకు ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అక్రమ లీజు అగ్రిమెంటుపై చర్యలు తీసుకొని అర్హులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, బాధితులు హరీష్, జిలాని, శ్రీనివాసులు, ప్రవీణ్, ఖాదర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి

కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :



ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. రెండు రోజుల క్రితం తిరుపతిలో ఏపిసిసి అధ్యక్షురాలు వై ఎస్.షర్మిల నిర్వహించిన న్యాయ సాధన సభ విజయవంతమైందన్నారు. కాంగ్రెస్‌పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ళక్రితం మాట ఇచ్చి తప్పిన ప్రత్యేకహోదాను నెరవేర్చుతామన్నారు. న్యాయసాధన సభకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి విజయవంతం చేశారన్నారు. కాంగ్రెస్‌పార్టీపై ఆధరణ పెరుగుతోందని కేంద్రంలో ప్రధానిగా రాహుల్‌గాంధీ ఎన్నికైతే రాష్ట్రం అన్నివిదాల అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, మహబూబ్‌ఫీర్, సయ్యద్, సోనూ పాల్గొన్నారు.

# నిస్సార్‌అహ్మద్‌చే స్టిక్కర్లు ఆవిష్కరణ

మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టిక్కర్లను శనివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల వాహనాలకు ఈ స్టిక్కర్లను అంటించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఎంపిగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని స్టిక్కర్లలో పేర్కొనడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిపొందితే రాష్ట్రం అన్ని విధాల మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, మెబీనాసలీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి గెలుపుకు సహకరిస్తాం

మదనపల్లె జనసేన నాయకులు రామాంజనేయులు

మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త:



తంబళ్ళపల్లె నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి గెలుపుకు సహకరిస్తామని మదనపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితలు తెలిపారు. శనివారం వీరు జయచంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడతూ జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి గెలుపే ప్రధానంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపుడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామన్నారు. అనంతరం అభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్ళిన జనసేన నాయకులు, కార్యకర్తలు సంపూర్ణంగా సహకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్, జగదీష్ బాబు, శంకరా, అశ్వన్, దరణి, శ్రీనాథ్, సోనూ, అశోక్, నవాజ్ పాల్గొన్నారు.

# చెరువులో చేపలు పడుతుండగా విద్యుత్‌షాక్

విద్యుత్‌వైర్లు ఎత్తు తక్కువులో ఉండడంతో ప్రమాదం

మదనపల్లెక్రైం, మార్చి 2 ప్రభాతవార్త:



మొలకలచెరువు మండలం, మద్దినాయునిపల్లె చెరువులో చేపలు పడుతున్న వ్యక్తి విద్యుత్‌షాక్‌కు ఉరయ్యాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. కర్నాటక రాష్ట్రం దావనగిరి జిల్లా సుడికేక్‌వసల్లికి చెందిన నాగప్ప కుమారుడు ఫకీర్(30) మద్దినాయునిపల్లె గ్రామానికి చెందిన కిరణ్‌కు చేపటు పట్టిస్తుంటాడు. ఈ క్రమంలో స్థానిక చెరువులో ఉదయం చేపలు పడుతుండగా ఫకీర్ తలకు విద్యుత్ వైర్లు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై అపస్మారక స్థితికి చేరుకొన్నాడు. చెరువులో చేపలు పడుతున్న సహచరులు గుర్తించి బాదితున్ని చికిత్సల కోసం 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కుటుంబీకులు వెంటనే అతన్ని బెంగుళూరుకు తరలించారు. ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# స్టూడెంట్ మెనిఫెస్టో పోస్టర్ల విడుదల

మదనపల్లెక్రైం, మార్చి 2 ప్రభాతవార్త:




ఏబివిపి మదనపల్లె శాఖ ఆధ్వర్యంలో మార్చి 5న తిరుపతిలో విదుదల చేయబోయే విద్యార్థుల మెనిఫెస్టోకు సంబంధించిన గోడపత్రికలను రంగనాథ్ ఐటిఐలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి పాఠశాలల రాష్ట్ర కన్వీనర్ సాయి హతేష్ మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తుల నుంచి విముక్తి చేసస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల చేతుల్లో చిక్కుకుపోయిందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే విధంగా ఏబివిపి మేనిపెస్టోను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏబివిపి మదనపల్లె బాగ్ కన్వీనర్ గౌతంరెడ్డి, నగర ఉపాధ్యక్షులు కిషోర్, నగర కార్యదర్శి రాజు, భరత్, కిరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

రామసముద్రం, మార్చి 2 ప్రభాతవార్త :

నేడు మండలంలో జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ నారాయణస్వామి, వైద్యాధికారులు సిబ్బందికి ఆదేశించారు. 0నుంచి 5సంవత్సరాల పిల్లలు ప్రతిఒక్కరూ పోలియోచుక్కలు వేసుకోవాలన్నారు. హైరిస్క్ పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. శనివారం మండల వ్యాప్తంగా వాహనాలు ద్వారా ప్రచారం నిర్వహించామని తెలిపారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం

ఎంపిపి దస్తగిరిసాబ్

కురబలకోట, మార్చి 2 ప్రభాతవార్త :



సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన పేదలకు అందించి నిరంతరం అందుబాటులో ఉన్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండలంలోని గ్రామ సచివాలయ వాలంటీర్లతో పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వివిధ సంక్షేమ పథకాలను అర్హులకు అందించి జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. మండలంలోని 220మంది వాలంటీర్లను సన్మానించి మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నను రానున్న ఎన్నికల్లో బలపరచాల్సిన బాధ్యత వాలంటీర్లదేనని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, వైస్‌ఎంపిపిలు రమణారెడ్డి, భూదేవి, సర్పంచ్‌లు తెట్టు మనోహర్‌రెడ్డి, పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్టారెడ్డి, సోమిరెడ్డి, సుజాత, సులోచన, ఎంపిటిసిలు యరసానుల్లా, ఎంపిడి హరినారాయణ, ఈఓఆర్‌డి అబ్దుల్‌షూకూర్, గ్రామ సెక్రటరీలు శేషగిరికుమార్, నవాజ్, రామప్ప, సుమియా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి తెదేపాలో చేరిక

పీలేరు, మార్చి 02 ప్రభాతవార్తః

మండలంలోని ఎర్రగుంటపల్లె పంచాయతీ ఎనుగొండపాలెం, దిగువపాలెంలో ఎర్రగుంటపల్లె గ్రామ మాజీ సర్పంచి ధర్మరాజు, వార్డు మెంబర్లు మనీ, రామాంజులు, హరినాధరాజు, శనివారం నగిరిపల్లెలో తెదేపా ఇన్‌చార్జి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా చేరారు. వీరికి తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు లక్ష్మీపతిరాజు, అమర్నాదరెడ్డి, రెడ్డిశేఖర్, సూర్య దిన చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం - అంగవైకల్యాన్ని తరిమికొడదాం



కేవి.పల్లె, మార్చి 02 ప్రభాతవార్తః

0–5సంవత్సరాల లోపు పిల్లలు గల తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం బారిన పడకుండా కాపాడుకోవలసిందిగా గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిని రేష్మా విజ్ఞప్తి చేశారు. ఆదివారం పల్స్‌పోలియో దినంను పురస్కరించుకుని గర్నిమిట్ట గ్రామంలో తమ సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవి.పల్లె మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ పరిధిలో 17 కేంద్రాలను ఏర్పాటుచేసి 1770 మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం నిర్దేశించుకోగా జిల్లేళ్లమంద పీహెచ్‌సీ వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 17 కేంద్రాలు ఏర్పాటు చేసి 1876 మందికి గ్యారంపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి పావనగౌరి ఆధ్వర్యంలో 11 పోలియో కేంద్రాలను ఏర్పాటుచేసి 1025 మందికి మొత్తం మండలంలోని 45 కేంద్రాలను ఏర్పాటుచేసి 4761 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. తల్లిదండ్రులు సహకరించి పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు అర్చన, భాగ్యలక్ష్మీ, రమాదేవి, రుక్మిని, పురుషోత్తం సిబ్బంది పాల్గొన్నారు.

# బాస్ నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

పీలేరు, మార్చి 02 ప్రభాతవార్తః



కలికిరి మండల సర్వేయర్ దేవి దళిత ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించడంతో శనివారం తహశీల్దారు కార్యాలయం ముందు బాస్ సేన ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని మేడికుర్తి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య తన భూమిని సర్వే చేయాలని గత నెల 9వ తేదీ చలానా కట్టడం జరిగింది ఆతరువాత సచివాలయం సర్వేయర్‌ను సంబంధిత రైతు కలవడంతో మండల సర్వేయర్ దేవి ని కలవాలని రైతుకు సచివాలయం సర్వేయర్ చెప్పడంతో గత నెల 10వ తేదీన రైతు ఈశ్వరయ్య సర్వేయర్ దేవిని కలిసి సంబంధిత డాక్యుమెంట్ చూపించడంతో ఆమె నేను సచివాలయం సర్వేయర్‌నీ సంబంధిత రైతు కలవడంతో మండల సర్వేయర్ మేడం నాకు ఏవిషయం చెప్పలేదని సమాధానం చెప్పడంతో మండల సర్వేయర్ దేవిని కలవడంతో ఈరోజు రేపు అని కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రైతు సర్వేయర్‌ను కలవడంతో నాకు లాగిన్ చూపించడం లేదని సమాధానం చెప్పడంతో బాస్ నాయకులును ఔఈశ్వరయ్య సంప్రదించడంతో ధర్నా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. సంఘ నాయకులతో డిప్యూటీ తహశీల్దారు సయ్యద్ ధర్నా విరమించాలని కోరడంతో బాస్ నాయకులు మండల సర్వేయర్ ఇక్కడికి వచ్చి సర్వేకు ఎప్పుడు వస్తారో తేదీని తెలిపేంతవరకు ధర్నాను విరమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. మండల సర్వేయర్‌తో డిప్యూటీ తహశీల్దారు మాట్లాడి సంఘటన స్థలానికి పిలిపించి మాట్లాడడంతో ఈనెల 5వ తేదీ సర్వేచేస్తామని మండల సర్వేయర్ దేవి చెప్పడంతో బాస్ నాయకులు సంబంధిత రైతుకు సర్వేకి వచ్చే తేదీనినోటీసు రూపంలో జారీచేయడంతో బాస్ నాయకులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు కష్ణయ్య, గురునాథ, గంగాధర్, నరసింహులు, కష్ణమూర్తి వెంకటరమణ, సురేష్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల గుడిసెలను కాల్చివేసిన అల్లరిమూకలపై చర్యలు తీసుకోవాలి

కేవి.పల్లె, మార్చి 02 ప్రభాతవార్త ః

పీలేరు నియోజకవర్గం కేవి.పల్లె మండలం మఠంపల్లె గ్రామ పంచాయతీ కలికిఇర వాండ్లపల్లె గిరిజనులు 40 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తూ ఉన్న వారిపైన వారి గుడిసెలను కాల్చివేసిన అల్లరి మూకల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాస్ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధనాయక్, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి టీఎల్ వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి రంగారెడ్డిలు డిమాండు చేశారు. ఈసందర్భంగా శనివారం కలికిరివాండ్లపల్లె గిరిజన గుడిసెలను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల కిందట గిరిజనులు వేసుకున్న గుడిసెలను అక్రమంగా అగ్రకులాల వారి అండదండలతో దౌర్జన్యంగా గుడిసెలను పీకేస్తూ అర్ధరాత్రి సమయంలో గుడిసెలను కాల్చివేస్తే గిరిజనులు స్థానిక కేవి.పల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళితే ఎస్సై ఫిర్యాదు తీసుకోకుండా గిరిజనులనే భయబ్రాంతులకు గురిచేయడం దౌర్భాగ్యమన్నారు. అగ్రకులాల వారు ఎరికల కులస్తులు ఎక్కడ నివాసం ఉండకూడదు సుదూర ప్రాంతాలలో నివాసం ఉండాలని ఘోరంగా మానసికంగా హింసిస్తున్నారి అలాంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

# ఉద్యమ అమరవీరులకు జోహార్లు

పీలేరు, మార్చి 02 ప్రభాతవార్తః



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పీలేరు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎమ్మార్పీయస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులతో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్యసాధనలో మహాజన నేత మందకష్ణ మాదిగ సారథ్యంలో ఎమ్మార్పీయస్ ఉద్యమ నాయకులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఉద్యమాలు చేస్తూ కొన్ని అనూహ్య సంఘటనల్లో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు ఇలాంటి మహోన్నత వ్యక్తులు తమ ప్రాణాలకు సైతం తెగించి పోరాటాలు చేశారని ఇలాంటి నాయకత్వం మన రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేదని కేవలం ఒక్క మందకష్ణ మాదిగ పిలుపుతోనే అనేక రాష్ట్రాల్లో ఉద్యమం మర్రి వక్షంలాగా అల్లుకుపోతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎర్రయ్య, హుస్సేనయ్య, రమణ, భాస్కర్, రెడ్డికుమార్, చందు, అనిల్, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు మయూర్‌నాథ్ మృతి

రామసముద్రం, మార్చి 2 ప్రభాతవార్త:



మండల టిడిపి సీనియర్ నాయకులు మయూర్‌నాథ్ (85) శనివారం మృతి చెందారు. ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతుండేవారు. ఇతను టిడిపిలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీకి బలమైన నాయకులుగా ఉండేవారన్నారు. వైసిపి చిత్తూరు ఎంపి రెడ్డప్ప మయూర్‌నాథ్ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మయూర్‌నాథ్ మృతిపట్ల పార్టీకి తీరని లోటుగా టిడిపి నాయకులు తెలిపారు. నల్లారి తిమ్మారెడ్డిన, కళావతి, శ్రీనాథ్ రెడ్డి, దొమ్మలపాటి యశ్వీరాజ్, మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడు, మాజీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, జనసేననాయకులు రాందాస్‌చౌదరి, మాజీ జడ్పిటిసిలు వెంకటస్వామి, కొండూరు శ్రీనాథ్‌రెడ్డి, శివశంకర్, గజ్జల సీతప్ప, పలువురు ప్రముకులు భౌతికాయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రామాపురం, మార్చి 2, ప్రభాతవార్త:



ఆదివారం జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం ఆరోగ్య కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 13 పంచాయతీల్లో 0–5 సంవత్సరాల పిల్లలు 4072 మంది ఉన్నారని వీరందరికీ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. 47 పోలింగ్ కేంద్రాలతో పాటు బస్టాండు వద్ద కూడా కేంద్రాలున్నాయన్నారు. పోలియో చుక్కలు వేయించి తమ బిడ్డలకు అంగవైకల్యం రాకుండా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దివ్యశ్రీ, హెచ్ఓ ఎలేజర్ పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమం నేడే

పెండ్లిమర్రి, మార్చి 2, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డా.ప్రసాద్, సమీరాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాలలోపు వయసు ఉన్న 2201 పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి 29 బూతులు గాను 116 మంది, 3 రూట్లు, సూపర్ వైజర్లు, మొబైల్ టీంలు పాల్గొనడం జరుగుతుందన్నారు. కావునా తల్లిదండ్రులు తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మోహన్‌రెడ్డి, పద్మావతమ్మ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలి

– టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

వేంపల్లె, మార్చి 2, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో వైకాపా పాలన నుండి విముక్తి పొందేందుకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు విస్తృతస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా పాలన పట్ల, తెదేపా మేనిఫెస్టో పట్ల అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా నిలవాలని, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. పేదల అభ్యున్నతి, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయన్నారు.కార్యక్రమంలో మారెడ్డి రవీంద్రనాథరెడ్డి సతీమణి లతారెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, రామ గంగిరెడ్డి, యువనేతలు వీరభద్ర, మహమ్మద్, దక్కా రమేష్, వేమకుమార్, మడకా శ్రీను, తెలంగాణ వలి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను మరోసారి గెలిపించేందుకు కృతనిశ్చయంతో పని చేయాలి

పులివెందుల రూరల్, మార్చి 2, ప్రభాతవార్త ః



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసేందుకు కృతనిశ్చయంతో పనిచేయాలని జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, పట్టణ కన్వీనరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్చఐర్మన్ హాఫీజ్‌లు అన్నారు. పులివెందులలోని గాంధీనగర్ బూత్‌లో శనివారం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. బూత్ కమిటిలోని కన్వీనర్లకు, బూత్ కమిటి సభ్యులకు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేస్తూ రానున్న కాలంలో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కష్టపడి పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో కోకన్వీనర్లు హరి, విశ్వనాథ్, నవీన్‌కుమార్, చాంద్‌బాషా, సభ్యులు పాల్గొన్నారు.

# కొండా నరేంద్రకు సంఘీభావంగా భారీ స్కూటరు ర్యాలీ

తంబళ్లపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నారై పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర అభ్యర్థిత్వాన్ని బలపరచాలని రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టిని ఆకర్షించడానికి శనివారం టీడీపీ, జనసేన నాయకులు పెద్దఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ఉదయం బి.కొత్తకోట మండల కేంద్రం నుంచి వందలాదిగా యువత బైకులపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాలు వర్దిల్లాలి, కొండా నరేంద్ర నాయకత్వం వర్దిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి పెద్దతిప్పసముద్రం మీదుగా ములకల చెరువు, తంబళ్లపల్లె చేరుకొని అక్కడ విలేకరులతో మాట్లాడారు. దశాబ్ద కాలం క్రితమే కొండా నరేంద్ర టీడీపీ సభ్యత్వంతో ఉన్నారని నాటి నుంచి నేటి వరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలో తన సొంత నిధులతో సామాజిక సేవా కార్యక్రమాలు,గ్రామీణ ప్రాంతాల సమస్యలు పరిష్కరిస్తూ వస్తున్నారని అలాంటి వ్యక్తికి టీడీపీ అభ్యర్థిత్వం పున: పరిశీలించాలని కోరారు. మా నాయకుడు ఇప్పటికి అధిష్ఠానంపై గౌరవంతో ఓ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని ఇందుకు అధిష్ఠానం సహకరించాలని కోరారు. ఈ ర్యాలీలో ఉమ్మడి పార్టీల నాయకులు ముమ్మడి నాని, గల్లా భాస్కర్, శంకర్, శీను, తంబళ్లపల్లె రఘు, చెక్కిలాల బాబు, రఘునాథ, రాజారెడ్డి, సురేష్, లోకేష్, మురళీకృష్ణ, కరుణాకర్, కృష్ణప్ప, వెంకటేష్, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సెక్టోరియల్ అధికారులకు సూచించారు. శనివారం రాయచోటి పట్టణంలోని గవర్నర్ ఫంక్షన్ హాల్ నందు 2024 సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసు అధికారులకు కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, ఎన్నికలు జరిగే సమయంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే ఇన్సిడెంట్ రిపోర్టు తమకు పంపాలన్నారు. పోలింగ్ పూర్తి స్థాయి బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు వీల్ చైర్స్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు అన్ని సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందు రోజు, తర్వాత రోజు చాలా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. సెక్టోరల్ అధికారులకు కేటాయించిన ప్రాంతంలోనే బస చేయాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్‌డిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి 2 సెంట్లు స్థలం కేటాయించాలి

బద్వేలు, మార్చి 02 ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి పేదవాడికి 2సెంట్లు స్థలం కేటాయించాలని 1624 సర్వేనెంబరును జగనన్న కాలనీకి కేటాయించాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సోమేసుల ప్రాంతవాసులు,తెలుగుగంగ మునక ప్రాంత వాసులు ఈ రెండు ప్రాజెక్టు ల కింద మునిగిపోయాయని, నాలుగు మండలాలకు సంబంధించి న వారు బద్వేలుకు వలసలు రావడంతో బద్వేలులో జనాభా పెరిగిందన్నారు. బద్వేలులో ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేస్తుంటే గోపవరం తహశీల్దారుకు వివరాలతో సహా 5 సంవత్సరాల నుంచి తెలియజేస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. 2 సంవత్సరాల క్రితం వచ్చినటువంటి ఆర్డీవో అనేక స్థలాలో బోర్డులు పెట్టారని, ఎలాంటి ఆధారాలు లేకుండా రికార్డులు బయటకు తీసుకుపోయి పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. శివాలయం ఎదురుగా ఉన్న వెంచర్లలోను, నోబుల్ స్కూల్ చుట్టు ఉన్న భూములలోను, సర్వేనెంబరులో 977/3 లో వీటన్నింటిలో బోర్డు పెట్టి మళ్లీ తీసేశారన్నారు. తక్షణమే ఆర్డీవో స్పందించి ఈ బూమిని జగనన్న కాలనీకి కేటాయించాలని ఇందుకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేకర్, జకరయ్య, రామరాజు, చంద్రపాల తదితరులు పాల్గొన్నారు.

# మాతమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



రామాపురం, మార్చి 2, ప్రభాతవార్త:

మాతమ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా చూడా తల్లీ అంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామం కాంపల్లె హరిజనవాడలో జరిగిన మాతమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి దయవల్ల వర్షాలు సమృద్ధిగా కుసిరి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. హోమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సర్పంచ్‌లు ముంగర సుబ్బయ్య, రఘురామ్య, శివయ్య, ఉప సర్పంచులు శివయ్య, బాబు, నాయకులు మల్లయ్య, సుబ్బయ్య, శివయ్య, రెడ్డయ్య, శివరామకృష్ణ, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

– ఆర్డీవో మధుసూదన్

పెండ్లిమర్రి, మార్చి 2, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆర్డీవో మధుసూదన్ తెలిపారు. శనివారం ఆయన పొలతల టూరిజం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలతలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కోనేర్ల వద్దకు చిన్నారులను తీసుకెళ్లకుండా చూడాలని భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కడప డీఎస్పీ షరీఫ్, పొలతల ఛైర్మన్ నాగమల్లారెడ్డి, ఆలయ ఈవో శీను, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజు, సీఐ నాగరాజు, ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

సంబేపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:

సంబేపల్లె మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఓసీ విద్యార్థులు దరఖాస్తు రుసుం రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 చెల్లించి మార్చి 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజర్వేషన్లు ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరింత సమాచారం కొరకు 9849318618 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

# చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

చిట్వేలి, మార్చి 2, ప్రభాతవార్త:



బర్డ్‌ఫ్లూ వ్యాధి నిరోధించే క్రమంలో జిల్లా సరిహద్దుల వద్ద సిబ్బంది వాహనాల తనిఖీలలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని చట్టపరంగా సివిల్, క్రిమినల్ కేసులు పెడతామని ఉమ్మడి కడప జిల్లా పశువ్యాధుల నిర్ధారణ కేంద్ర సహాయ సంచాలకులు డా.రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం అనుంపల్లి సరిహద్దు పోలీసు, ఫారెస్ట్ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల ఆదేశాల మేరకు చెక్‌పోస్టుల వద్ద ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు కోళ్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కోడి మాంసం, గుడ్లు బాగా ఉడికించి తినాలని కోరారు. కోళ్ల వ్యాపారులు, యజమానులు, గ్రామీణ కోళ్ల పెంపకం దారులు వచ్చే మూడు నెలల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# పేదింటి కలను సాకారం చేసిన సీఎం జగన్

– ఎంపీటీసీ రహంతుల్లాఖాన్



వేంపల్లె, మార్చి 2, ప్రభాతవార్త ః

పేదింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని చింతలమడుగుపల్లె ఎంపీటీసీ సభ్యుడు పఠాన్ రహంతుల్లాఖాన్ పేర్కొన్నారు. శనివారం సచివాలయం8లో జగనన్న హౌసింగ్ కాలనీలోని లబ్ధిదారులకు ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందేలా సీఎం జగన్ కృషి చేశారన్నారు. పేద ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కలిగిన ఏకైక సీఎం జగనే అన్నారు. మళ్లీ ఆయన ముఖ్యమంత్రి కావాలని, ఇది ప్రజల ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రంగనాథస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు

పులివెందుల, మార్చి 2, ప్రభాతవార్త ః



పులివెందులలోని శ్రీరంగనాథస్వామిని శనివారం కడప సీనియర్ సివిల్ జడ్జి కవిత, జమ్మలమడుగు, పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి భార్గవి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, కమిటి సభ్యుడు మాధవాచారి, ఈవో వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఇ సర్వేకు సహకరించండి

– జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరుచుటకు, అభివృద్ధిని వేగవంతం చేయటకు నిర్వహించనున్న ఎంఎస్ఎంఇ సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాలలో వార్డు అమెనిటీస్ సెక్రటరీలు ఈ సర్వే ఎంఎస్ఎంఇ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ యాప్ ద్వారా చేస్తారన్నారు. జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జోనల్ మేనేజర్, ఎపిఐఐసి వారి పర్యవేక్షణలో సర్వే జరుగుతుంది. సర్వే పురోగతిని ప్రతి వారం జిల్లా కలెక్టర్ సమీక్షించి తగు ఆదేశాలను జారీ చేయడం జరుగుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిలో భాగంగా ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఇలను డిజిటల్ ప్లాట్ ఫారంలోకి తీసుకరావడం, వీటిని ఎంఎస్ఎంఇ వన్ పోర్టల్‌కు అనుసంధానించడం, నమోదు కాని వ్యాపారాలను కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యం, ఉద్యం అసిస్ట్ పోర్టల్‌లో నమోదు చేయడం, దీని ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే ఎంఎస్ఎంఇలకు అవగాహన శిబిరాలు నిర్వహించి ఉద్యం, ఉద్యం అసిస్ట్‌లో కూడా నమోదు చేయడం జరుగుతుందని, దీని ద్వారా కూడా వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హులు అవుతారని, బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయన్నారు. అన్నిరకాల దుకాణాలు, వ్యాపారాలు, తయారీ పరిశ్రమలు, సేవా పరిశ్రమలు ఇందులో భాగంగా సర్వే నిర్వహించబడతాయన్నారు. పారిశ్రామికవేత్తలు తప్పకుండా సర్వేకు సహకరించాలన్నారు.

# అందరి సహకారంతో పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

డిఐఓ డాక్టర్ ఉషశ్రీ

రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :



పల్స్ పోలియోను విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా మార్చి 3వ తేదీ ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ నిర్ధేశించిన పోలియో చుక్కలు బూత్‌లలో వేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1602 పోలియో చుక్కలు బూత్‌లు ఏర్పాటు చేశామని, 5 సంవత్సరాలల లోపు పిల్లలు 1,93,946 మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ కార్యక్రమంలో పాల్గొను వైద్య, ఆరోగ్య, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి, వాలంటీర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఒకవేళ 3వ తేదీ ఆదివారం వేయించుకోనట్లయితే 4,5 తేదీలలో సోమ, మంగళవారం సంబంధించిన బూత్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. రాయచోటి పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి నుండి నేతాజీ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదాలు చేశారు. కావున ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో లేని సమాజ స్థాపనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, డిప్యూటి డెమో దేవ శిరోమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టూడెంట్ మేనిఫెస్టో పోస్టర్లు విడుదల

బద్వేలు అర్బన్ , మార్చి 02 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ విద్యారంగా పునర్జీవం కోసం మార్చి 5న తిరుపతిలో విడుదల చేయబోయే స్టూడెంట్ మేనిఫెస్టోకి సంబంధించిన గోడపత్రికలను పట్టణంలోని వీరారెడ్డి కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకట సుబ్బారెడ్డి ఆవిష్కరించారు.ఈ సంద్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తుల నుంచి విముక్తి చేస్తామన్నారు. ఒక్క ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా ఈ రోజు రాష్ట్ర బడ్జెట్‌లో 5 శాతం కేటాయిస్తూ రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వాలనికి ఏబీవీపీ స్టూడెంట్ మేనిఫెస్టోతో సమాధానం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్ట పరిచే విధంగా ఏబీవీపీ మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఈ మేనిఫెస్టోలో పాఠశాలలు, జూనియర్‌కళాశాల, యూనివర్సిటీల, హాస్టల్ సమస్యలను క్రోడికరిస్తూ స్టూడెట్ మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, నగర కార్యదర్శి గణేష్, తరుణ్, విద్యార్తులు పాల్గొన్నారు.

# కోదండరాముని సన్నిదిలో కంచి కామకోటి పీఠాదిపతి జయేంద్ర సరస్వతి

ఒంటిమిట్టమార్చి2ప్రబాతవార్త:

స్ధానిక కోదండరామాలయాన్ని శనివారం సాయ ంత్రం కంచి కామకోటి పీఠం ఆదిపతి జయేంద్ర సరస్వతి సందర్శించారు. కడప నుంచి తిరుపతికి వెళుతూ మార్గమద్యలో వున్న కోదండ రామాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌లు స్వాగతం పలికి ఆల య మర్యాదలు చేశారు. ఈసందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర గురించి అర్చకులు తెలియజేశా రు. ఆనంతరం తీర్థ ప్రాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 2, ప్రభాతవార్త:



విద్యార్థి దశ నుంచి బాగా చదువుకుంటే విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జీ జున్నీసా పేర్కొన్నారు. శనివారం ఏపీ మోడల్ స్కూలు హాస్టల్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఎంత మంది విద్యార్థులున్నారు, మెనూ ప్రకారం అందరికీ భోజనం అందిస్తున్నారా, ప్రభుత్వం ఇస్తున్న అన్ని సదుపాయాలు అందిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. చిన్న వయసులో బాల్యవివాహాలపై అవగాహన పెంచుకోవాలని బాగా చదువుకొని మంచి భవిష్య త్తును ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి, న్యాయవాది సిద్దయ్య, వార్డెన్ పెద్దక్క, సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం

రైల్వేకోడూరు,అర్బన్,మార్చి 02,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు లోని పట్టణంలో వీధి నాటక కళజాతి బృందం ద్వారా పాత బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్ ఏరియాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. హెచ్ఐవి/ఎయిడ్స్ ఏ విధంగా వస్తుంది, రాకుండా తీసుకోవలసిన జగ్రాత్తలు గురించి,వీధి నాటకం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ వ్యాధి అంటూ వ్యాధి కాదు ఆలోచించుకునే వ్యాధి క్షణికావేశంలో,జాగ్రత్తలు తీసుకోకవడంతో,చిన్నపాటి అశ్రద్ధతో జీవితం నాశనం చేసుకోవద్ధని, మీతో పాటు మీ కుటుంబాలను మీ పిల్లల్ని నాశనం చేయొద్దని, పూర్తి అవగాహనతో ఎయిడ్స్ మీద ఆలోచించి మసులుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో నటరాజ బృందం, ఐసిటిసి కౌన్సిలర్ వి సాదక్ మస్తాన్ సి డి ఎస్ పి యం ఇందిరా సిడియస్ ఓఆర్‌డబ్ల్యూడి వెంకటేష్, పిఇఎస్ లక్ష్మీ్రవాసు,విజయమ్మ ఎల్‌డబ్ల్యు ఎస్ సి.రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహాల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



బద్వేలు అర్బన్, మార్చి 02 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని కాపువీధి, దర్గావీధి, అమ్మవారిశాల వీధి కూడలిలో వెలసిన ఆలయంలో శ్రీ సత్యమ్మ తల్లి, లక్ష్మీదేవి, ఆంజనేయస్వామి, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు గంగాధర్, వజ్రాల వెంకటస్వామి, సుదర్శన్‌రెడ్డి, కోన పెద్ద సుబ్బారెడ్డి, చింతల మురళి కృష్ణ, వర్దిరెడ్డి శ్రీనివాసులరెడ్డితో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ అన్నదానం శివ బాలకుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సహకరించిన వార్డుకౌన్సిలర్ గానుగ పెంట సమత, ఇన్‌చార్జి రమేష్‌బాబు, అన్న ప్రసాద కార్యక్రమానికి సహకరించి వర్దిరెడ్డి పెంచలరెడ్డి, సతీమణి వెంకటసుబ్బమ్మ కుటుంబ సభ్యులతో పాటు ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సహకరించిన దాతలందరికీ ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు స్వామివారి సన్నిదిలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు ఇన్‌చార్జి రమేష్‌బాబు మాట్లాడుతూ శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నూతన విగ్రహాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం విశేష సంఖ్యలో భక్తులు సహకరించిన దాతలు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలి

కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తా రవికుమార్

బద్వేలు అర్బన్, మార్చి 02 ప్రభాతవార్త :



నేడు గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో (వాసవి సత్రం)లో కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం మొదటి కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవికుమార్, సెక్రటరీ మిట్టా శ్రీహరి, ట్రెజరర్ కాంబోజీ గంగాధర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం పులివెందులలో పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, పలువురు ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించేలా కృషిచేస్తూ ఆర్యవైశ్యుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 3వ తేదిన జరగనున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లా స్థాయి ఆర్యవైశ్య సంఘం కమిటి సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# శ్రీ వారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్ ,మార్చి 3 ప్రభాతవార్త : 30,31



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా వల్లంకొండు శివకుమార్, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, యాదాళ్ల జయసింహరాజు, చంద్రమోహన్, లక్ష్మిరెడ్డి, సత్యనారాయణ, సల్లగొలుసుల రమణమ్మ, మాలేపాటి సునీల్‌కుమార్, యాదాళ్ల జయసింహరాజు, ఆదినారాయణ, కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు , భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఒమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :



రాయచోటి నియోజకవర్గం ప్రజలు సుఖసంతోసాలతో ఉండాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి దేవున్ని ప్రార్థించారు. బండ్లపెంటలో వెలసిన శ్రీశ్రీశ్రీ హాజరత్ సయ్యద్ యూసుఫ్‌షా ఖాదిరి దర్గా ఉరుసు సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు, మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చాదర్ సమర్పించారు. హసన్ దాదా మాలిక్ షా దర్గాలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థనలు చేశారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షేక్. పర్వీన్, పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు నాజిరీన్‌ల ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలు ఎమ్మెల్యేకు ఇమామ్ జామీన్ కట్టారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని వారు ఆశిస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ తబ్రేజ్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ కొలిమి హరూన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, ఆసీఫ్ అలిఖాన్, జాకీర్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఎండి ఇర్షాద్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, యువజన విభాగపు అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, నవాజ్, క్రిష్, గౌస్ బేగ్, జమాల్, నాసీర్, కోఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, హాజరత్ ఖాదర్‌వలి, దర్గా కమిటి సభ్యులు ఇషాక్, జావీద్, ఇమ్రాన్, పహత్, మహబూబ్ అలి, బేగ్, జబీవుల్లా, అబిద్, యూసుఫ్, యూనిస్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుడి ఇంటికే సంక్షేమ పథకాలు

రాజుపాళెం, మార్చి2, ప్రభాతవార్త



జగనన్న పరిపాలనలో అర్హత ఉన్న ప్రతిఒక్కరి ఇంటివద్దకే సంక్షేమ పథకాలు వాలెంట్రీల ద్వారా,గ్రామ సచివాలయాల వ్యవస్థతో అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని వెంగళాయపల్లె ,సోమాపురం గ్రామాలలో శనివారం వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మళ్ళీ మన జగనన్నను ముఖ్యమంత్రిగా చేద్దామని రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. వెంగళాయపల్లె గ్రామంలో ప్రధాన కూడలిలో ఉన్న దివదంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహంనకు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల,గ్రామనాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి,సర్పంచ్ ధనిరెడ్డి రేణుకమ్మ,శ్రీనివాసులరెడ్డి,వెంకటరామిరెడ్డి,సూర్యనారాయణరెడ్డి,వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,గౌతంరెడ్డి,బలరామిరెడ్డి,మధుసూధన్‌రెడ్డి,సుబ్బరాయుడు,జగధీశ్వరరెడ్డి,రమణారెడ్డి ,తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ పోలీసు చట్టాల పట్ల నిబంధనలు పాటించాలి

ఎస్ఐ సత్యనారాయణ



బద్వేలు అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త:

పట్టణంలో ప్రతి ఒక్కరూ పోలీసు చట్టాలు తెలుసుకుని నిబంధనలు పాటించాలని ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎస్ఐ సత్యనారాయణ పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలో పలు ఏరియాలలో తిరుగుతూ ప్రజలకు పోలీసు చట్టాల గురించి తెలియజూస్తూ రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ ఎక్కడపడితే అక్కడ రోడ్లపై గుంపులుగా ఉండకుండా పోలీసు నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు కూడా ఎక్కడ పడితే అక్కడ ట్రాఫిక్ నిలిపి అంతరాయానికి గురికాకుండా చూడాలన్నారు. అలాగే సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ అకౌంట్, పాన్‌కార్డు, ఓటిపీ నెంబర్లు లాంటివి గుర్తుతెలియని వారికి తెలపరాదన్నారు.

# టిడిపి నాయకులు వెల్లాల నుండి ప్రచారం ప్రారంభం



రాజుపాళెం,మార్చి2,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేంత్రంలోని శ్రీసంజీవరాయస్వామిని శనివారం టిడిపి నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య మౌనిక,అక్క హరితలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బాబుషూరిటి–భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంను మండలంలో ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మండల స్థాయి టిడిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించి సైకిల్‌గుర్తకు ఓటువేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ,విశ్వనాథరెడ్డి, సానావెంకట సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి,సుదర్శన్‌రెడ్డి,రమణారెడ్డి,షరీఫ్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలి

– తల్లిదంద్రులకు గుర్తింపు తేవాలి – డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, దిలీప్‌కుమార్

రాయచోటి, మార్చి 2, ప్రభాత వార్త :

సమాజంలోని ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవి తల్లిదంద్రులకు గుర్తింపు తేవాలని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్‌లు అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నేషనల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి నైపుణ్య-2ꀀ24 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 60 మంది విద్యార్థులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 24 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 12 మంది విద్యార్థులు హాజరై టెక్నికల్ ప్రచురణలను సమర్పించి, టెక్నికల్ ప్రచురణలను సమర్పించి, క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలని, వివిధ కళాశాలలు నిర్వహించే సదస్సులలో పాల్గొనాలని చెప్పారు. టెక్నికల్ సదస్సు నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఆత్మన్యూనతాభావం తొలగి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవడం జరుగుతుందని వివరించారు. డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవరుచుకోవాలని, సమాజభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సాఫ్ట్‌వేర్



రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో అఖిల భారత సర్వీసులు, బ్యాంకింగ్ సంస్థల యందు వ్యాపార రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం అర్హులైన విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థ యందు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. గత 22 సంవత్సరాల నుండి రాయలసీమ రీజియన్‌లో సాంకేతిక విద్యలో ఎన్నో గోల్డ్ మెడల్స్, ప్రతిభ అవార్డులను సాధించి యూనివర్శిటి స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని తెలియజేశారు. ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.